# పెళ్ళిళ్ళలో

మరదలు పిల్లకి పెళ్లి నిశ్చయం కాగానే, అందరిమాటా ఏమోగాని, నాకుమాత్రం అంత హుషారుగా అనిపించలేదు అయినా జరగక తప్పదు కదా! ఎందుచేతంటే . కూతుళ్లు లేని మేనమామలూ, మరదలు లేని బావలూ, ఎందుకూ! నవ్వు పుట్టని హాస్యం లాగ,!. మరదలికి పెళ్లి అయేవరకూ ఆమె మీద హక్కు బావదే!.. అది కాస్త పోయిందన్న మాట! అందుకేనా ఏడుపు! . కాని. ఏం చేస్తాం! ... ఏ మొగుడూ దొరక్కపోతే అక్క మొగుడే అన్నట్టు మా మరదలికేం! 'పో! బావా! పాత చింత కాయ పచ్చడి! నువ్వెవరిక్కావాలి!' అని అన్నట్టు, రెండు వేల కట్నంతో కొత్త బావని కొనేసుకుంది

నేను వెళ్ళేవరకూ, పెళ్ళికి వస్తానని ఎవరూ అనుకోలేదు. నేచేసిన ఆలస్యం చేత, నేను వెళ్ళగానే మా ఆవిడ మొఖం చాటంత అయింది

"ఏం అల్లుడి గారికి పిలుపు తక్కువయిందా, యింత ఆలస్యంగా వచ్చేరు!" అని మా అత్తగారు శ్లేషతో పలకరించింది

"మీ పిల్ల వచ్చేసింది కదా! యింక కొత్త మోజులో మేం కనిపిస్తామా! మేం రాకపోతే మాత్రం పెళ్లి ఆగిపోతుందా!" అని నేను నవ్వుతూనే దెబ్బకొట్టాను. దానికి వరికీ నవ్వురాలేదు

"కాని బావగారు సమయం చూసుకు వచ్చేరు పాపం! అందరి టిఫిన్లూ అయిపోయి విస్తరాకులు మిగిలేయని ఏం తెలుసును!" అని మా మరిది, నవ్వుతూ అన్నాడు తట్టుకోలేని మాట అన్నాననుకొన్నాడు.

"అసలు టిఫిను చేసే అలవాటు మీ యింటో లేదని, తినేసే వచ్చేనోయ్! కొత్తగా మొదలెట్టారా ఏమిటి యీ నాల్గు రోజులూ గొప్పకి?" అని నేననగానే నోటికి బిరడా పడింది తతిమ్మా వాళ్లు నవ్వేసేరు

"బావా! వచ్చేవు!" అని ప్రశ్నార్థంగా కలగజేసుకొని మరదలు ఒక ప్రక్కనుంచొని అడిగింది నేను అంత ఆలస్యంగా వచ్చేనని ముఖం జారీ చెంబులా పెట్టింది.

"ఏం మీ ఆయన అనుకున్నావా?" అని నేను తేరిపార చూసేసరికి—

"ఏం అలాచూస్తున్నావు? దిష్టి పెడతావా?" అంది

"అబ్బే, అదికాదు, నిన్ను చూసి చూసి పెళ్లాడానికి ఎలా ఒప్పుకున్నాడా! అని!" అని నేననేసరికి—ఆమె నవ్వుతూ ముఖం తిప్పుకుంటూ—

"ఆసంగతి ముందు మా అక్కయ్యని అడిగి చెబుతావుందు!" అని అంటించింది



దానిలో అర్థం నాకు బోధపడింది

అటువంటి మరదలు వుండాలి! బావ అలిగితే—బ్రతిమాలి స్వయంగా లాడూ, మినపసున్ని వుండలు చిదిపి యిచ్చే మరదలు వుంటే—వాడూ బావ

* * *

ఆ రోజున సంతర్పణ-వీధిలో వాళ్ళు, వచ్చేసేరు వడ్డనలు అన్ని అయిపోయినాయి కాని మొగపెళ్లివారు రాలేదు . ఆసంగతి సందడిలో వున్న పెద్దలెవరూ గుర్తించక "వడ్డించండి వడ్డించండి. నిలబడ్డారేం " అని అరవడం మొదలెట్టేరు అది విని వడ్డన వంతులో వున్న ఒక ఆసామీ "అలాగా అయితే యింక

## ★ ద్వివేదుల

పట్టండోయ్ మజ్జిగ ఎవరూ తిన్నా తినక పోయినా వడ్డన మాత్రం జరిగిపోవాలి!" అని అనగా అప్పుడు ఆడపెళ్లి వారికి చురుకు పుట్టి పిలవడానికి పరుగెట్టారు ఆ ఆసామీ సమయోచితంగా అన్న మాటలకి తతిమ్మా వాళ్ళు నవ్వుకున్నారు

* * *

## ★ మొగ శనివారాలు: ఆడ శనివారాలు ★

నాలుగేళ్ల క్రిందటి మాట మా మేనత్త కూతురి పెళ్ళికి వెళ్ళాము పెళ్లిలో ఖర్మం చాలక శనివారం వచ్చింది అసలే మొగపెళ్లివార్లు తెగగోలచేస్తున్నారు అందులో శనివారం. వాళ్ళకి భలే హుషారుగా ఉంది ఆ పెళ్లికి పెద్దలు మా బాబాయ్ వాళ్ళూను శనివారం సాయంకాలం నాలుగుగంటలకి మొగపెళ్ళివారి తరఫున ఒకాయన మా బాబాయి దగ్గరకు వచ్చి "చూడండీ! ఇవాళ మా వాళ్లలో ఒక ఇరవైమంది శనివారం, రాత్రి భోజనం చెయ్యరు ఫలహారం చేయించండి" అన్నాడు. "అలాగే నండి" అన్నాడు మా బాబాయ్ ఇంకో గంట పోయాక ఇంకో ఆయన వచ్చి "ఇంకో పాతిక మంది శనివారం రాత్రికి భోజనం చెయ్యరు" అని చెప్పి వెళ్ళిపోయాడు. మా బాబాయ్ చాలా ధలోక్తిగా మాట్లాడే మనిషి ఊరుకున్నంతసేపూ ఊరుకొని మనుషుల్ని ముప్పతిప్పలూ పెట్టి ఏడిపించే రకం మొగపెళ్లివారి తరఫున పెద్దమనిషి వెళ్లిపోయిన తరువాత 'ఇంక ఊరుకుంటే లాభం లేదు ఇంకా ఎంతమంది శనివారాలని చెప్తారో, వీళ్ల పని పట్టిస్తా'నని విడిదిలోకి వెళ్లి "ఏమండీ! అయితే మొగ శనివారాలు ఎన్ని? ఆడ శనివారాలు ఎన్ని?" అని అడిగాడు పాపం వాళ్ళంతా గొల్లుమని నవ్వేసరికి ఇంకేమీ చెయ్యలేక ఎంతిమందో అప్పుడు సమంగా చెప్పారు.

ఎస్. రాజేశ్వరి

# ...ేళాకోళాలు




వడ్డన జరుగుతూ ఉంది—వడ్డించేవాళ్ల కేకలతోటీ పర్యవేక్షించే పెళ్లి పెద్దల హెచ్చరికలతోటీ 'చాలుచాలు' అనో 'అది పట్టండి' 'పులుసులో ముక్కలు వెయ్యండి' అని యిలా భోక్తల మాటలవల్ల—అప్పుడప్పుడు, చదువుతున్న సంతర్పణ పద్యాల వల్ల "గోవిందా గోవింద" అని పందిరి ఎగరగొట్టే, శబ్దంతోటీ ఒక ప్రక్క నుండి, అగ్నిహోత్రంలోనుండి వస్తూన్న పొగతోటీ...'అయ్యో మోమాట పడకండి' 'కొద్దిగా వేయించుకోండి!' అంటున్న.. వంటవాళ్ళ మాటలతోటీ ఆ పెళ్ళి పందిరంతా కోలాహలంగా, ఆనందంగా వుంది. ఆ యింతలో ఒక వంట బ్రాహ్మడు

...ోమనాథశాస్త్రి ★

...బూరెలు పట్టుకు వచ్చేడు.. అవి వడ్డిస్తూ. "బాబూ వక్కటి...బాబూవక్కటి— వేయించుకోండి బాబూ" అని అంటూ వడ్డిస్తున్నాడు. అంటే—అతని వుద్దేశం— ఒక్కటయినా అధమం వేయించుకోండి, అని.. అలా అనుకుంటు పోతుండగా... ఒక రసికుడు కనిపెట్టి అతగాడిని ఆపి వేసి—

"ఒక్కటేమిటయ్యా! ఒక్కటికన్నా ఎక్కువ వెయ్యవద్దని పెళ్లివారు చెప్పరా ఏమిటి .ఒక్కటి.. ఒక్కటి, అంటావేం? అందికీ...అంత మందికీ తినాలని వున్నా నువ్వు ఒక్కటికన్నా ఎక్కువ వెయ్యవు కాబోలునని వూరుకుంటున్నారు! నాకు నాలుగు వుండేలు కావాలి. అలాగయితే వెయ్యి!" అని సమయస్ఫూర్తిగా నవ్వుతూ అన్నాడు.. దానికి ఆ వంట బ్రాహ్మడు చిన్నబోయి మరి ఆ ముక్క అనలేదు... అందరూ యతని ఛలోక్తికి తిన్న తిండి పైకి వచ్చేలా నవ్వుతున్నారు.

* * *

ఎందుచేతోగాని వియ్యపురాలు ఆ పూట భోజనానికి ఆలస్యంగా వచ్చింది. ఆ విడ ధర్మమా అని అందర్ని ఆమెకోసం చూడకుండా తినేయమని చెప్పేసింది. ఆమె అందరి భోజనాలు అయినాక వచ్చింది, ఆమెకి పందిరిలో ప్రత్యేకంగా పీట వేసినారు.

వీరకత్తె. సరసమాడదామని—"యివాళ వియ్యపురాలికి మిగిలిపోయిన వంటకాలే విందు. ఏమయినా అయిపోయి లేకపోతే... ఏమీ అనుకోకమ్మా!" అని అంది... నవ్వుతూ...కూరలు వడ్డిస్తూను.

"ఉంచుకుని లేదన్నా...ఒక వేళ చూస్తా నేమోనని వంటింటికి దూరంగా వేసేరు!" అని అంది...వియ్యపురాలు!

"కాదమ్మా! ఒక వేళ వియ్యకపోయినా వంటింటోపీటవేస్తే చేతికి అందుతాయి కదా! ఎక్కడ తినేస్తారో! అని ఒక కత్తె భయం!" అంది ఒకామె

"అయినా మావాడిని ఎలాగూ మీవాణ్ణి చేసేసుకున్నారు. ఇంక ఏం చేసినా తప్పుతుందా! ... కానీండమ్మా! కానీండి..." అని ఆ వియ్యపురాలు నిట్టూర్చింది.. అపుడు ఆడవాళ్ళందరూ నవ్వుకున్నారు.

* * *

కట్నం చదివించే ఘడియవచ్చింది. అల్లునికి కట్నం.. మావగారు చదివిస్తున్నారు. వెంటనే...రెండో అల్లుడు ."అయ్యా! చిన్నమనవి!" అని అన్నాడు. 'ఏమిటి?' అన్నట్టు అందరూ అటుచూశారు—

"ఈ సందర్భంలో పాత అల్లుళ్ళం మాక్కూడ ఏమయినా కట్నం ముడుతుందేమోనని!" అని అన్నాడు.

'నీ కొడుక్కి పెళ్ళిచేసేప్పుడు అందుకుందూగాని లేవోయ్!' అని అతని మామగారు వెంటనే జవాబు యిచ్చేరు.. అక్కడున్న అందరికీ నవ్వాలనిపించింది.

* * *

ఈ పెళ్ళితంతులో ఒక సందర్భంలో, బావగారికి 'మరదలు మాడ' అని ఇస్తారు

(62-వ పేజీ చూడండి)

## ★ నాతోనా సరసం? ★

ఒకసారి మావాళ్లింట్లో పెళ్లిజరిగింది. పెళ్లికొడుకు చదువుకున్నవాడు. నాగరికతకలవాడు. పల్లెటూళ్లో పెళ్ళి. పాపం ఆడపెళ్ళివారికి అన్ని వేడుకలూ యథావిధిగా జరిపించాలని సరదా ఆ అబ్బాయి దేనికీ ఒప్పుకోలేదు. పెద్ద ముత్తైదువులంతా ఊరుకుంటారా? నాగవల్లి అయిన తరువాత అనుకుంటాను. ఊయ్యాల్లో పిల్లవాడుగా గంధపుచెక్క పెట్టి ఏదో చేస్తారు. పెళ్ళికూతుర్ని, పెళ్ళికొడుకుని మంచంమీద కూర్చోపెట్టి ఉయ్యాలలో గంధపుచెక్క వేసి ఇద్దరిమీద వసంతం పజేలా ఊపారు. వసంతంమీద పడేసరికి "ఈ న్యూసెన్సంతా ఏమిటి?" అన్నాడు పెళ్లికొడుకు. ఆ సందట్లో ఎవరు వింటారు? తరువాత ఆ గంధపుచెక్క తీసి పెళ్ళికొడుకు. చేతికిచ్చి "నేను ఆఫీసుకు వెళ్లాలి, పిల్లాడిని తీసుకో" అని పెళ్ళికొడుకుతో చెపుతోందో లేదో ఆ అబ్బాయి గంధపుచెక్క తీసుకొని గిరవాటు వేశాడు. వేసేసరికి ఈ సంభాషణంతా వినడానికి ముచ్చటపడి కూర్చున్న ఒక బామ్మగారి కాళ్ళకి వెళ్ళి తగిలింది. ఇంక ఆవిడ "నీ పెళ్లాంతో సరసాలు కాని, పెద్ద ముండని నాతో నీకేం సరసాలు నాయనా" అని దండకం మొదలు పెట్టింది.

ఎస్. రాజేశ్వరి

# ★ పెళ్ళిళ్లలో వేళాకోళాలు ★

(32-వ పేజీ తరువాయి)

మరదలిని ఎవరికీ తెలియనిచోట బావగారు దాచితే, పెళ్ళికొడుకువచ్చి ఆమెని వెతుక్కొని, తీసుకువెళ్ళాలి—ఆ సందర్భంలో కొంత కట్నం, పెళ్లికొడుకు, ఆ అన్నగారికి ఇవ్వాలి.

ఈ ఘట్టం రాగానే, నేను మొదటే త్వరపడి ఒకచోట నా మరదలిని దాచేసేను. పెళ్ళికొడుకులుంగారు వచ్చి, నాలుగు ప్రక్కలా చూచి... ప్రతిమాలుతూన్నట్టు మొహంపెట్టి నావద్దకు వచ్చాడు.

"అన్నయ్యగారూ మీ మరదలిని కనుక్కోలేను-దయచేసి, ఎక్కడ దాచారో చెప్పండి! ఇదిగో మీ కట్నం—" అని అన్నాడు...అందరూమూగి ఆయనచేత ఆ మాటలనిపించి వేడుక చేస్తున్నారు...

వెంటనే నాకు స్ఫురణకువచ్చి—

"తమ్ముడూ, అందరుబావలూ మరదళ్ళని అంతసులువుగా ఇస్తారేమో గాని...నేను మాత్రం మరదలికి తగినజాగా నా హృదయం ఒక్కటే అని ఎంచి, అక్కడ దాచేను సుమీ...నీ దగ్గర హృదయం వుందా?" అని అన్నాను.

ఆ ఛలోక్తికి.అంగులో చమవయిన భావానికి వాళ్ళందరూ నవ్వుకున్నారు. పెళ్లికొడుకు మొహం ఎఱ్ఱబడినా... వాళ్ళ జాలివేసి.. మరదలిని, విధిలేక అప్పజెప్పేసేను.

*　　*　　*

కులాసాగా అందరూ కబుర్లు చెప్పకుంటున్నాం మాటల్లోమాటవచ్చి జామిపండు మా మామగారు తినరు అని అన్నాడు... వెంటనే 'ఎంచేత?' అని ప్రశ్న.

"ఆ మధ్య యాత్రలకి వెళుతున్నప్పుడు మీ అత్తగార్కి వచ్చినంతచేస్తే... అది తిననని వదిలేసేను!" అని ఆయన మామూలుగా జవాబు చెప్పేడు, చెబుతూ ఎందుకో భార్యవయిపు చూశాడు!

"ఇంకానయం నన్నే వదిలేసి వచ్చేరు కాదు! ఎంత అభిమానం...ఆమదం తొగను అని దాన్ని వదిలేసి వచ్చేరుకాదు! ఇష్టంలేదని అనరాదూ?" అని చెప్పుతూ, వేళాకోళం చేసింది. ఆ ప్రౌఢదంపతుల్లో సాగుతున్న హాస్యం గ్రహించేను...ఇంతలో

"అంతపనీ జరుగును!" అని అతడన్నాడు నవ్వుతూ.

"అలానే జరిగితే...మరి రెండో పెళ్ళి చేసుకోను" అని అనుకొని వచ్చేసేవారు మామామగారు!" అని నేను అన్నాను... దానితో వారికి నవ్వు ఆగిందికాదు.

*　　*　　*

తర్వాత ఆడవాళ్లందరూ శోభనంగది ముస్తాబుచరించి మాటాడుకుంటున్నారు... అక్కడికి నేను చల్లగా వెళ్లేను...వాళ్ళని నవ్విద్దామని.

"ఏ ఏ గదులు ఏర్పాటు చేశారు?" అని అడిగేను మామూలుగా!

"గదులా! ఆ బహువచనం ఏమిటి? మీ మరదలికొక్కతికే...శోభనం—" అంది అత్తగారు, నాకు తెలియనట్టు.

"అబ్బె...అది కాదండీ! మరి మా సంగతో! మా మరదలితోపాటు...ఆ ప్రక్క గదికూడా...మా కోసం...ఏర్పాటు చేస్తారేమో అని..." అని నేను అనేసరికి... అందరూ పక్కలుపట్టుకు నవ్వేరు కాని-

"బావుంది, వేళాకోళం...మంచి మర్యాదా! అక్కరేదు కొత్తసారి పెళ్ళికొడుకులా ఏమిటా ముచ్చట!" అని మొహం చిట్లిస్తూ ముసిముసి నవ్వులు నవ్వుతూ అంది మా ఆవిడ.

*　　*　　*

విందులు కమ్మగా తిని తాంబూలం వేసుకుందాం అని అనుకుంటూ వున్నాను. ఇంతలో మా బావ వచ్చి,

'ఏం బావగారూ తీరుబాటుగా కూర్చున్నారు?' అని కుశలప్రశ్న వేశాడు.

"ఏంచేయడంవోయ్! మీ అక్కగారికి మేం ఎక్కడా కనిపించడంలేదు. యింక బావమరుదులూ... పెళ్లిపెద్దలు...మా సంగతి ఎవరికొక్కవాలి!" అన్నాను సరదాగా...

"అయ్యయ్యో! ఎంతమాటండీ! నేనున్నానుగదూ మీ సంగతి కనుక్కుందికి. మీ కిప్పుడొచ్చిన యిబ్బంది ఏమిటి?"

"భోజనం కాగానే తాంబూలం మీ అక్కయ్య ఇచ్చేదోయ్!" అన్నాను...

"ఓస్ యింతేనా! యిదిగో యిందండి. యింట్లో ఆకులు చెక్కలే అని...కొట్టు నుండి తెప్పించేను.. యీ కిల్లీ వేసుకోండి" అని చెప్పి యిచ్చేడు...

అది నోట్లో వేసుకు నములునుకదా... తారకం ఎత్తిపోయింది...తుబుక్కని తీసి చూద్దును...పచ్చిమిరపకాయ అందులో వుంది...బుర్ర రింగుమంటోంది. కళ్ళంట ముక్కంట నీళ్ళు. నోటంట లాలాజలం వస్తూంది.హాస్యం పేరుని యింతలా ఏడిపించిన వాడిని చూసి కొడదామన్నంత కోపం వచ్చింది. ఉడుక్కుంటున్నానంటారని వూరుకున్నాను.

యీ విధంగా నా బాధ పడుతూంటే అవతల మా బావ చప్పట్లు కొడుతూ, నవ్వుతూ, 'బావగారూ బావుందా!' అని అంటూ అందరిని పిలిచి చూపెట్టేడు. అందరూ కలిసి విరగబడి నవ్వడం మొదలెట్టేరు. ...చేసేది లేక నేనూ వారితో కలిసి ఏడవలేక నవ్వేసేను.

*　　*　　*

ఇంక పెళ్ళికి వచ్చిన, పెళ్ళికాని, యువతులూ యువకులూ వుంటారు చూడండి!... పైకి అనకూడదు గాని...అక్కడక్కడ... అప్పుడప్పుడు ... కొందరు. సరసాల్లోపడి, హాస్యంఆడుకుంటూ వుంటారు. అవి కొంచం రహస్యంగా వుంటాయి, రహస్యంగానే వుంచాలి కూడ. వాళ్లు ఆడుకొనే హాస్యాల్లు బాణాల దప్పుకులోనూ పెళ్ళి పందిరిలో కోలాహాలంతోనూ కలిసిపోతూ వుంటాయి. సరసాలయితే-ఏదో అందిస్తున్నట్లో—లేక-మరొకరని అనుకొని... పొరపాటున, వారిని-




## పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, నీ సరియైన చర్యనుగురించిన్ని నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితమ్ము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పీ. గా పంపగలము. (వి. పీ. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూర్వీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కటా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

తాకినట్టో ... దొమ్మిలో ... భుజా భుజా భుజాలూ రాసుకుంటూండడం ... యిలా సర్దుకు పోతాయి...వారి మధ్య జరిగే చర్యలు, పెళ్ళి సందడిలో ఎవరూ గుర్తించరు. కొంగు తగిలితే చాలు కోటివేలని-వాళ్ళు భావిస్తూ వుంటారు. ఆ యువకుల తాకిడికి-యువతులు వాడగా వాడిపోయిన పూలచెండ్లు, రిబ్బను ముక్కలు, జ్ఞాపక చిహ్నాలుగా మిగులుతాయి.

పెళ్ళికి వెళ్ళగానే, యిలాంటి అమ్మాయిలు, వున్నారా? అని వెతుకుతాయి యువకుని కళ్లు ... ఎవరినయినా చూశాక ... ఆమెకి చక్రం వేస్తాడు ... ఆమె సంగతులు నానాబాధపడి కనుక్కుంటాడు, పేరు తెలుసుకుంటాడు ఆమె తరఫున వచ్చిన చిన్న పిల్లలిని-అంటే, అన్నదమ్ముల్ని చెల్లెళ్లని మచ్చిక చేస్తాడు ... పరిచయాలు, జరుగుతూంటే...వూరికనే భోగట్టాకి అడిగి సు-“లగ్నంవేళకి అవలంపట” ఆవిడ ప్రక్కనుంచుండే...ఆ పిల్ల ఎవరు? ఎప్పుడూ చూడలేదే! ఎవరి తాలూకా?” అని తెలుసుకో చూస్తాడు.

ఆ పిల్లగాని యీ సంగతికనిపెట్టి యిష్టం లేకపోతే తప్పించుకొని అయిష్టత చెప్పేస్తుంది...లేదా అందరూ కలిసి కూర్చున్న సమయాల్లో.. వచ్చి...తనూవచ్చేనని తెలపడానికి అతగాడి ముందునుంచే పోయి క్రీగంటచూస్తూ అతనికి సూటిగా కూర్చుని, ముణుకుల మీంచి ఒకసారి చీర కుచ్చిళ్ళు సర్దుకొని...చిరునవ్వు నవ్వుతూ తనతో కూడా వున్న చెలికత్తెని అని కూర్చుంటుంది.

ఇటుప్రక్కనుండి యీతడు, బాణాలు వేస్తూ వుంటాడు...ఆమెప్రక్కనుండి వెళుతున్నపుడు...ఆమె పేరు...ఉచ్చరిస్తూ... “కమల అని ఒకత్తె, మా క్లాసుమేటు”... అని ఎత్తుతాడు.. ఆమెకి అర్థమయి పోతుంది...

“దూరంనుండి ఏం లాభం,...పాపం పెళ్ళికూతురికి పెద్ద సిగ్గురా!...”...“ఒకే మళ్ళీ వచ్చినపుడు...ఫలానా దగ్గర వుంటా...తప్పకుండా అలాగే రమ్మా! చూస్తూ వుంటా!” అని తన స్నేహితునితో-అంటున్నట్టుగా., ఆమెకు వినబడేట్టు అంటాడు.

ఇష్టమయితే ఆమె ఒక చెవి పారేసి... నవ్వు బయటికి రాకుండా పెదిమల్లో నే ఆపేసి...సాగతీసి వదలిన రబ్బరులా పెదిమలని విప్పి...ఒక్కసారి వూరుకుంటుంది. లేకపోతే...

“అసహ్యం...చూస్తే...ఏమనుకుంటున్నావో!” అని తనతో కూడా వున్న ఆమెతో ఏదో మాటకి జవాబు చెప్పినట్టు... హెచ్చరించి విదిలించుకు వెళ్ళిపోతుంది.

ఒక్కొక్కప్పుడు అనుకోకుండా, యిలాంటి యువతీ యువకుల మధ్య...పెళ్ళిళ్ళు నిశ్చయం అయిపోతాయి కూడాను...పెద్దవాళ్ళూ, పెద్దవాళ్ళూ ... తాంబూలాలు పుచ్చుకుంటారు!

* * *

ఇలా ఒకరినొకరు అనుకొనే హాస్యాల మాట—అటుంచి...అసలు పెళ్ళిళ్ళలో కొన్ని, ఘట్టాలే, హాస్యంతో కూడినవయి వుంటాయి...ఆ ఆచారాల మాట, ఆ సంఘటనలకి అర్థం మాట అటువుంచి—అందులో గల, సున్నితం, హాస్యం ఆనందం, తీసుకుందాం. అవి జరుగుతూంటే మనం సంతోషిస్తూ వుంటాం...మచ్చుకి—

* * *

విడిదినుండి పెళ్ళివారింటికి పెళ్ళికొడుకు-వచ్చినపుడూ, పెళ్ళి కూతురు విడిదికి వెళ్ళినప్పుడూ వధూవరులని గుమ్మాల దగ్గర నిలబెట్టేం చేస్తారు...వారిద్దరి చుట్టూ యీ ఆడంగు లందరూ చేరి—ఊపిరి సలప నివ్వకుండా, వారిచేత పేర్లు చెప్పించి వేడుకగా, ఆనందిస్తారు.

పెళ్లి కొడుకయితే—ఆమె పేరు పెట్టి పిలుస్తూ “తలుపు తియ్యి వచ్చేను!” అని బ్రతిమాలాలి. అని అరవగా అరవగా... “తీస్తున్నా రండి?” అని ఆమె అనాలి! యిలాగా...అతడి వంతు వస్తే అతనూ అనాలి!, ఆమె చేతా అని పిస్తారు!... అప్పుడు వాళ్లు సిగ్గుపడుతూ, ముసిముసి నవ్వుతూ ఘంటకో అక్షరం పలకగా...విని ఆనందిస్తారు. ఒక్కసారి అనేస్తే తీరి పోతుందా!—అబ్బే! ‘మాకు వినబడ లేదనో!’...‘పేరు పూర్తిగా చెప్ప లేదనో!’... “దగ్గరగావున్న మాకే వినబడక పోతే యింక లోపల వున్న మా ఆవిడ కెలా వినబడుతుంది...” అనో వాదించి మరో రెండు మూడు మారులు అనిపించి, సంతోషిస్తారు.

* * *

నాగవల్లిలో అలక పాన్పు దగ్గర ఎంత హాస్యంతో జరుగుతుందో తంతు! అల్లుడు అలగడం, ఆ అలక తీర్చడం అది అటు వుంచండి. పచ్చ పందిరిలో, బొమ్మల పరచినటువంటి తెల్లని పక్కమీద వధూవరులని కూర్చోబెడతారు. దూరదూరంగా సిగ్గుతో కూర్చుంటే, పెళ్ళికూతురు రెక్కపట్టుకొని యీడ్చుకు వచ్చి పెళ్లికొడుకు దగ్గరగా కూర్చోబెడతారు...పాపం... పెళ్లికొడుక్కి స్పర్శ జ్ఞానంవల్ల మతిపోతూ వుంటుంది. తర్వాత వారిద్దరికీ మధ్య వుయ్యాల కడతారు అందులో చందనపు బొమ్మని పడుకోబెట్టి, అది వారిపాప అని, చెప్పి, వూపుతుంటారు. రాబోయే సాంసారిక జీవితానికి రిహార్సలు చేయిస్తారు!

ఆ బొమ్మని పెళ్ళికూతురికి యిస్తారు... ఆమె ఏం చెయ్యాలి!— “వంట వండుకోవాలి! పిల్లణ్ణి కాస్త—ఆడిద్దురూ!” అంటూ భర్తచేతికివ్వాలి!—మరి, లజ్జపడుతూ వెనక్కి తగ్గుతూ, ముగ్ధగా, ఆ పెళ్ళికూతురు తప్పించుకో బోతూంటే, బలవంతాన్ని ఆమెచేతిలోకుక్కి అనమంటారు...ఆమె ముఖం ఎర్రగా చేసుకొని, సిగ్గుతో సన్నంగా నవ్వుతూ, భర్త చేతులెక్కడున్నాయో కూడ—చూసీ చూడకుండానే మౌనంగా ఏ ఒడిలోనో పడేస్తుంది! కాని యీ ఆడవాళ్లు వూరుకోరు, ఆలస్యం చేస్తున్న కొద్దీ యిబ్బంది పెడతారు, ఒకటికి రెండుసార్లుగా చేయవలసి వస్తుంది...అంచేత అక్షరం అక్షరానికి తోస్తూ ఎలాగో ఆమెచేత ఆ నాలుగు ముక్కలూ అనిపించి వదులుతారు! ఆమెవద్దనుండి అందుకున్నాక పెళ్లికొడుకు కూడ తిరిగి “ఆఫీసుకి వేళయింది యీ

### ఇంటి డబ్బు

“ఇంట్లో కూర్చుని డబ్బు చేసుకోవచ్చుని వీళ్లెవరో ప్రకటించారు చూశావా?”

“ఇంట్లో చేసిన డబ్బు చెల్లుతుందా అని అనుమానం!”


పండిత డి.గోపాలాచార్యులవారి

# అరుణా

గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం,
(ప్రైవేటు) లిమిటెడ్., మద్రాసు-17.

## తెల్లవెంట్రుకలుండవు

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము మా మహాసన "మన్‌మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5-0-0 3 సీసాలు రు 12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు 6-0-0 3 సీసాలు రు 15/ పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి సూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).



## నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు. డబ్బీ రు 3-4-0 పోస్టేజి రు.1-1-0,

సి ఏ ఎ అండ్‌కో, (ఆయుర్వేద సమాజం పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా



## కలవరపడు స్త్రీలకు




"కుమారి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం వెల (సాదా) రు 3/- (స్పెషల్) రు 5/- (ఎక్‌స్ట్రా స్పెషల్) 8/- పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

Stockists —(1) Indo Medical Supplies, 3, Pauliappan St, G T Madras,
(2) L M Mukerji & Sons Ltd., 167, Dharamtola St, Cal—13







# ★ పెళ్ళిలో వేళాకోళాలు ★

"పిల్లాడిని తీసుకో!" అని చెప్పి తిరిగి యిచ్చి వేయాలి. అక్కడికీ వారు పూర్తిగా ఆనందించి వదులుతారు

* * *

ఇంక అందరి సమక్షంలోనూ వధూవరులను భోజనాలకి కూర్చోబెట్టి, బూజం బంతులు ఆడిస్తారు...అందరి పంక్తిలోనూ వారిద్దరూ కూర్చుని, ఒకరి విస్తరిలో ఒకరు, వారు చిలక్కొరుకు కొరికిన పదార్థాలని, వేసుకుంటూ, ఒకరుతిన్నది మరొకరుతినాలి. ఇలా తమ తమ ఎంగిలి తినడానికి వధూవరులిద్దరికీ అమృతప్రాయమయినా పైకిమాత్రం చిట్లు చేస్తూంటారు. సిగ్గువల్ల ఒకసారో రెండుసార్లో చేసి వూరుకుంటే చుట్టూవున్న వాళ్లు మరీ మరీ వేయించి, చేయించి చూసి ఆనందిస్తారు! ఇలాటి సందర్భంలోనే ఒక రసికుడయిన పెళ్ళికొడుకు మిరపకాయ పిడచలో కనబడకుండా నొక్కి భార్యకి తినిపించి ఏడిపించేడు!—యీ విధంగానే, వియ్యపురాళ్లు, పేరకత్తెలు కూడ జరుపుకుంటారు, యీ ఆనందం—ఎందుకు పోవాలని, తలిమ్మ బంధువర్గం అంతాగూడ ఒకరివిస్తట్లో ఒకరు తెలియకుండా వంటకాలు పడేసుకొని సంతోషిస్తారు.

* * *

"కొట్నాలదంపు" అనేతంతులో, పేరకత్తె, వియ్యపురాలూ రోకళ్ళతో తమాషాగా బుగ్గలు పొడుచుకుంటూరు. అది చూసిన వారికి, పళ్ళూడినట్టు పొడుచుకుంట్సే బావుండు ననిపిస్తుంది! యింకా యిలాటి ఘట్టాలు ఎన్నో అడుగడుగునా, మనకి, హాస్యం పుట్టిస్తాయి.

* * *

పెళ్లికూతురూ పెళ్లికొడుకూ, యీ ఇద్దరి చుట్టూ, ఎప్పుడూ యింతమంది చేరి వుంటున్నా...అంత సందడిలోనూ కొత్తగా పరిచయస్థులయిన ఆ నూతన వధూవరులు కూడ అవకాశాలని జారవిడుచుకోరు సుమండీ.

చేతులు పట్టుకొని అగ్నిహోత్రం చుట్టూ తిరుగుతున్నపుడు ప్రేలు నొక్కడంలోనూ అరచేతిలో గోకడంలోనూ— పెళ్లికొడుకు ప్రారంభించేసరికి, అలా చేయకుండా అతని చేతిని అదిమి పట్టడంతో ఆమె ఆరంభించుతుంది! ఇక వూరేగింపులోనూ, తలంబ్రాలు పోసుకోడంలోనూ సరసాలు చాతుర్యంగా సాగిపోతూ వుంటాయి. ఏకంగా పళ్లేలతోనే తలంబ్రాలు గుమ్మరించేసుకుంటారు.

పానకం బిందెలో బంగారం, వస్తువ తీసుకొనేప్పుడు ఆ దంపతు లిద్దరు, వస్తువమాట అటుంచి చేతులు కలుపుకోడంలో తన్మయం పొందుతారు. ఆఖరికి ఆ వస్తువకోసం గిల్లుకుంటారు, రక్కుకుంటారు కూడా! ఎవరికో ఒకరికి దొరికాక—

'ఎంత దారుణం అమ్మా! మొగుణ్ని ఇలా గీనా గిలేసుంది—యింక దీనితో మావాడు ఎలా వేగుతాడో!' అని పెళ్లికొడుకుని వెనకేసుకు వస్తుంది ఒకామె.

'అయ్యో! ఎంత సంగతాచి అమ్మా! చూడు పువ్వులాంటి చెయ్యి ఎలా రక్తం కారుతోందో అమ్మాయికి! ఇలా అయితే దగ్గరకే రానివ్వడులే!' అని పెళ్లికూతుర్ని వెనకేసుకు వస్తుంది ఒకామె అందరూ కిలా కిలా నవ్వుకొని ఆనందిస్తారు.

* * *

బంతులాట ఆడించినపుడు, పెళ్లికొడుకి మంచి అవకాశం వుంది. అతడేగా సరసుడయితే—తలిమ్మవారిని లెక్కచేయకుండా సూటిగా ఏ వక్షస్థలం మీదో గురి చూసి విసురుతూంటాడు. కొందరయితే ధైర్యంచేసి పెళ్లికూతురికి ప్రక్క ప్రక్కల కూర్చున్న వాళ్ళమీదికి కూడా పొరపాటున చేయి జారినట్టు నటించి కొరుండి విసురుతారు.

* * *

ఇలాటి సంఘటనలు ఎన్నో పెళ్లిళ్లలో అనేక రీతులుగా జరిగిపోతూ వుంటాయి. ఎన్నో సందర్భాలు కలిసి వస్తూంటాయి. పెళ్ళిలో ప్రతిది హాస్యంతో కూడి వుంటుంది. జరిగే తంతులోనూ హాస్యం ఇమిడి మరీ వుంటుంది. ఆ వాతావరణం, జరిగే విషయాల ప్రభావం, యిదంతా అనుకూలముగా వుండి అడుగడుగునా, మాటిమాటికీ, హాస్యం ఉద్భవిస్తూ వుంటుంది. అవి అన్నీ కూడా మన సంస్కృతి, సాంప్రదాయం, ఆచారం, మతం, శాస్త్రం, వీటిపైని ఆధారపడి వుండి, గొప్పఅర్థాన్ని చాటుతూ, భావగర్భితమై, ఆశీర్వదసాలవలె పనిచేస్తూ సున్నితమైన హాస్యాన్ని కలిగి ఉంటాయి. వచ్చినవా రందరికీ ఎల్లప్పుడూ, నవ్విస్తూ, సంతోషపరుస్తూ ఒక చైతన్యాన్ని, ఒక ఉత్సాహాన్ని మంచి మరువలేని అభిప్రాయాలని కలిగిస్తూ వుంటాయి. విచారానికి తావులేకుండా అన్నీ మరచి ఆనందమయులవుతారు.

ఈ వేడుకంతా స్వయంగా పెళ్లికి వెళ్లి అనుభవించాలి గాని, చెప్పినా, చదివినా, యిదిగా వుండదు. అందికే పెళ్లికి పిలిస్తే చాలు వెళ్లి తీరాలి. ★


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad